ప్రజాశక్తి

శుక్రవారం 27 డిసెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

రూ.178.39 కోట్ల ధాన్యం కొనుగోలు

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు సేవా కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు రూ.178.39 కోట్ల విలువైన 77,440 టన్నుల ధాన్యాన్ని 11,730 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ధాన్యం కొనుగోళ్లపై రెవెన్యూ పౌర సరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, సహకార తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం, రైతుల ఖాతాల్లో జమచేసిన సొమ్ము, గోనె సంచుల అందుబాటు, మిల్లులకు ధాన్యం రవాణా, వర్షాల నేపథ్యంలో తీసుకున్న ప్రత్యేక చర్యలు తదితరాలపై చర్చించారు. ఏ ఒక్క రైతుకూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇకపైనా తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు హితమే లక్ష్యంగా సమన్వయ శాఖల అధికారులు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్లక్ష్యానికి తావులేకుండా సేవలందించాలని స్పష్టం చేశారు. కోతలు చివరి దశలో ఉన్నందున ఆయా రైతులతో క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అవసరమైన సహాయ సహకారాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

అందించాలన్నారు. పౌరసరఫరాల అధికారులు వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. తేమ శాతం, మద్దతు ధర, గన్నీలు, రవాణా సౌకర్యం.. ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటోందని.. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంతప్తి విషయంలో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు ప్రతి అధికారి, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న టార్పాలిన్ల సంఖ్యను పెంచాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారి ఎం.స్వప్న, జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్కెటింగ్ ఏడీ కె.మంగమ్మ పాల్గొన్నారు.

బార్లా తెరిచేస్తున్నారు..!!

- గుడి, బడులకు సమీపంలోనే మద్యం దుకాణాలు
- కానరాని ఎక్సైజ్ శాఖ

ప్రజాశక్తి - పెడన : విచ్చలవిడిగా ఇచ్చిన అనుమతులతో ఎక్కడబడితే అక్కడ మద్యం షాపులు తెరిచేస్తున్నారు. పెడన పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుడి, బడికి దాదాపు 100 మీటర్లకుపైగా దూరంలో మద్యం షాపులు ఉండాలి. కానీ పెడనలో నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన సాయిబాబా, వినాయక మందిరాలకు కేవలం పది మీటర్ల దూరంలోనే వైన్ షాప్‌కు అధికారులు అనుమతి ఇచ్చారు. ఇదే షాప్‌కు 50 మీటర్ల దూరంలో ఒక ప్రైవేటు పాఠశాల కూడా ఉంది. అలాగే స్థానిక బంటుమిల్లి రోడ్‌లో ఉన్న మరనాత చర్చికు 20 మీటర్ల దూరంలోనే మరో వైన్ షాప్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి. ఈ షాప్‌కు 20 మీటర్ల దూరంలో వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు ట్యూషన్ నిమిత్తం ప్రతిరోజు రాత్రి సమయంలో వస్తూ వెళుతుంటారు. మద్యం మత్తులో మద్యపాన ప్రియులు అడుగా వెళుతున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అలాగే మండల పరిధిలోని కాకర్లమూడిలో కూడా ఉన్న వైన్ షాప్ వద్ద పాకలు, బల్లలు వేసి తాగేందుకు వీలుగా ఏర్పాటు చేశారు. ఇక్కడ మద్యం తాగిన అనంతరం ఇంటికి తిరిగి వెళ్ళేటప్పుడు హైవే రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

నిబంధనలు తుంగలో...

ప్రైవేటు వ్యక్తులకు టెండర్ల ద్వారా వైన్ షాపులను ప్రభుత్వం కేటాయించింది. నిబంధనల ప్రకారం ఈ షాపుల్లో కేవలం బాటిళ్లు మాత్రమే అమ్మాల్సి ఉంది. కానీ పెడన పట్టణంలో అందుకు భిన్నంగా విక్రయాలు జరుగుతున్నాయి. పట్టణంలోని మెయిన్ రోడ్, బంటుమిల్లి రోడ్‌తోపాటు మండల పరిధిలోని కాకర్లమూడి వైన్ షాపుల్లో సిట్టింగ్



ఏర్పాట్లు చేశారు. దీనివలన మద్యపాన ప్రియులు పూటుగా మద్యం సేవించిన అనంతరం స్థానికులతో తరచూ వివాదాలకు దిగుతున్నారని పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు ఈ షాపులపై కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. వైన్ షాపుల్లోనే గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లతోపాటు కూర్చోవడానికి బల్లలు, పలు తినుబండారాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ఉదయం 10 నుంచి రాత్రి పది గంటల వరకే షాపులు తెరిచేతందుకు అనుమతులు ఉన్నప్పటికీ ఉదయం తొమ్మిది గంటలకే షాపులను తీయడం, రాత్రి 12 గంటలైనా విక్రయాలు జరపడం జరిగిపోతున్నాయి.

ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి విచారణ జరుపుతాం

బందరు ఎక్సైజ్ సిఐ ప్రకాష్

ఈ షాపులకు అనుమతులు ఇచ్చిన మాట వాస్తవమేనని బందరు ఎక్సైజ్ సీఐ ప్రకాష్ వివరణ ఇచ్చారు. మద్యం మత్తులో మహిళలు, విద్యార్థిని విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవారిపై నిఘా ఉంచుతామని తెలిపారు. వీరికోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

ఏ తల్లి కన్నబిడ్డో..!!

- ముళ్ల పొదల మధ్య పసికందు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఏ తల్లి కన్నబిడ్డో... ఓ పసికందు అనాథగా మారింది. తల్లి ఒడిలో ఉండాల్సిన శిశువు ముళ్లపొదల పాలైంది. ముళ్లపొదల నుంచి వినిపించిన ఏడుపు ఇరుగుపొరుగు వారిని నిద్రలేపింది. చుట్టుపక్కల వారు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే ఆ చిన్నారి చేతివేళ్లను చీమలు కొరుక్కుతిన్నాయి. ఒకవైపు విపరీతమైన చలి, మరోవైపు చర్మాన్ని కొరుక్కుతింటున్న చీమల మధ్య ఆ చిన్నారి పెట్టిన కేకలు చూపరులను కంటతడి పెట్టించాయి. ఈ హృదయ విదారక సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఐసిడిఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు కంచికచర్లలో ముళ్లపొదల మధ్య పడేశారు. పసికందు ఏడుపు విన్న స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఐసిడిఎస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని శిశువుకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై డాక్టర్ మధురిమ



శిశువును ఆస్పత్రికి తరలిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

వర్మ మాట్లాడుతూ.. ప్రసవం అయిన వెంటనే శిశువును ముళ్ల పొదల్లో పడేశారని తెలిపారు. కొద్ది సమయంలోనే పాపను గుర్తించి వైద్యం అందించడంతో క్షేమంగా ఉందని చెప్పారు. చీమలు తినడంతో చేతి వేళ్లు దెబ్బతిన్నాయని, చిన్నారికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న సొత్తును చూపుతున్న సిపి

అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు

రూ.26 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : ఈ ఏడాది అక్టోబర్ 10న విజయవాడ ప్రసాదంపాడు, రవీంద్ర భారతి స్కూల్ సమీపంలోని ఓ అపార్టుమెంట్‌లో జరిగిన దోపిడీకి సంబంధించి నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం...నిందితుడిని పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్, ఏలూరు రోడ్ కలిసే దగ్గరలో కంచర్ల మోహన్ రావు అలియాస్ మోహన్ అలియాస్ రాజు అరెస్టు చేశారు. నిందితుడు గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కసుకూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా తుని మండలం మరువాడ గ్రామంలో నివసిస్తున్నట్లు విచారణలో (మిగతా 2లో)

ప్రతి కుటుంబంలో వ్యాపారవేత్త ఉండాలి

- మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్
- సంజా ఉత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలనే నినాదంతో సంజా ఉత్సవాన్ని నిర్వహించనున్నారని మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మ్యారీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియంలో సంజా ఉత్సవ్ – ఎస్‌హెచ్‌జి మేళా–2024ను తేజ భరత్, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (జనరల్) డాక్టర్ డి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ నేషనల్ అర్బన్ లాగ్లీ హుడ్ మిషన్ 2.0 లో భాగంగా, పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రతి కుటుంబంలో ఒక వ్యాపార ఉండాలని ఉద్దేశంతో సంధ్య ఉత్సవ పేరుతో ఇటువంటి మేళ ఏర్పాటు చేశారని తెలిపారు. 28 లక్షల స్వయం సహాయక బందాలు అందులో 11 లక్షల మంది జీవనోపాధి కార్యకలాపాలు చేస్తున్నారని, అందులో ఆరు లక్షల మంది వ్యాపారవేత్తలు ఉండగా, ఐదు లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. అక్కడ వచ్చిన వారందరికీ ప్రభుత్వ పథకాలైన స్వనిదధి,



సంజా ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న భరత్

విశ్వకర్మ యోజన, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇండివిజువల్, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ గ్రూప్, బ్యాంక్ లింకేజ్, ప్రధానమంత్రి ముద్ర లోన్ల గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ నిరంతర ఆదాయం సంపాదించే విధంగా అడుగులు వేయాలని అన్నారు. నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ లో భాగంగా నేషనల్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 స్కీం ద్వారా పేద మధ్యతరగతి వారికి ఆర్థిక అభివద్ధి కల్పించాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో స్వయం సహాయక బందాలు 100కు పైగా స్టాల్స్ లలో వారు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకం చేస్తున్నారని, ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కిడ్స్ ప్లే, ఫుడ్ కోర్ట్, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారని తెలిపారు.



ఐలు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో గురువారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) క్యాలెండర్– 2025ను ఆవిష్కరించారు. బార్ కౌన్సిల్ సభ్యులు సూరాబత్తుల మల్లేశ్వరరావు, ఎఐసిపి మెంబర్ గురునాథం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగే రాజా, ఐలు కష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేము కోటేశ్వరరావు, సంపర శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వి రాజారత్నం, ఏ.పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాను పర్యాటకంగా మరింత అభివద్ధి చేసే బహత్తర కార్యక్రమంలో హెూటళ్ల యాజమానులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. నగరంలోని వివిధ హెూటళ్ల యజమానులతో సమావేశమయ్యారు. జిల్లాకు పెద్దఎత్తున పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక కేంద్రాలను అభివద్ధి చేసి జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని.. ప్రత్యేక పర్యాటక ప్యాకేజీని అమలు చేసేలా ఆలోచన చేస్తున్నామని అన్నారు. జిల్లాలో కనక దుర్గమ్మ దేవాలయంతో పాటు భవానీ ద్వీపం, కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లా వంటి ప్రముఖ పర్యాటక కేంద్రాలున్నాయని.. జిల్లాలోని పర్యాటక కేంద్రాలలో మౌలిక వసతులను అభివద్ధి చేసి మరింతమంది పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ప్రత్యేక ప్యాకేజీతో ట్యాక్సీ, వాహన యజమానులతో పాటు ఆతిథ్య రంగ అభివద్ధికీ అవకాశముంటుందన్నారు.

విగ్రహాల ధ్వంసం వార్తల్లో వాస్తవం లేదు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : మచిలీపట్నం సమీపంలోని బందరు కోట శ్రీ శాస్త్రి నమ్ర మారుతి స్వామి ఆలయంలోని విగ్రహాలను ఓ మతోన్మాది ధ్వంసం చేసినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం...ఫిర్యాదుదారుడు, ఆలయ కమిటీ సభ్యుడైన చిపూడి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసుస్టేషన్లో క్రైం నెంబరు 176/2024 అండర్ సెక్షన్ 298, 115 (2) బిఎన్ఎస్ – 2023గా ఎస్ఐ కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో భాగంగా సదరు ఘటన కారణమైన తిరుమలశెట్టి చందును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, గుడి ఆవరణంలో గల శివలింగం, వినాయకుడి విగ్రహం, కుమార స్వామి విగ్రహాలను వాటిని ఏర్పాటు చేసిన దిమ్మలపై నుండి తొలిగించినట్లు గుర్తించారు. అంతేగాని సోషల్ మీడియాలో వస్తునట్లు గుడిలోపలి భాగంలో ఎలాంటి సంఘటన జరగలేదని, లోపలి విగ్రహాలను ధ్వంసం చేయలేదని ధ్రువీకరించారు.

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : హెల్మెట్ ఆవశ్యకతపై, మరియు పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల విషయంపై నగరంలో పోలీసులు విస్తతంగా తనిఖీలను నిర్వహించారు. ట్రాఫిక్ డిసిపి కష్ణ మూర్తి నాయుడు పర్యవేక్షణలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పెండింగ్ చలానాలు, హెల్మెట్ ధరించని 2657 మంది నుండి రూ.9,91,265 రుసుం వసూలు చేశారు. పెండింగ్ చలాన్‌లను https://echallan.parivahan.gov.in/index/accused-challan లింక్ ద్వారా చెల్లించవచ్చు.

పోలీసు సిబ్బందికి అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ : భవాని దీక్ష విరమణ సందర్భంగా అన్ని విధాలుగా సహకరించిన వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు అభినందనలు తెలిపారు. నగరంలో జరిగిన భవానీ దీక్షల విరమణ ముగింపు అనంతరం గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఇతర జిల్లాల నుండి భవాని దీక్ష విరమణ బందోబస్త్ నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.

CHANGE OF SURNAME

I, MUSUGU KIRAN KUMAR of my Son **MUSUKU KIRAN STANLEY** (Old Name) residence of D.No.1-1/7-32A, Ismail Street, Kummaripalem Centre, Vidhyadharapuram, Vijayawada, NTR District, Andhra Pradesh-520012. Hence i have changed my Son Name From MUSUKU KIRAN STANLEY (Old name) to MUSUGU KIRAN STANLEY (New Name). Hereafter my Son Name From MUSUKU KIRAN STANLEY (Old name) to **MUSUGU KIRAN STANLEY** (New Name).

CHANGE OF NAME

I, LAKSHMI RADHIKA POTHURU W/o. POTHURU VAMSI KRISHNA (old name) Door.No.76-11-4/1, Flat No.204, Apple Tree Apartment,Kollaforam Road, Bhavanipuram, Vijayawada, NTR District, Andhra Pradesh My Name has been changed to **POTHURU RADHIKA W/o. POTHURU VAMSI KRISHNA (New name)**. Hereafter my name is known as **POTHURU RADHIKA W/o. POTHURU VAMSI KRISHNA** .

LOSS OF DOCUMENTS

I, **Sana Gautham Naath,** S/o. Sana Ramakrishna, Aged about 28 years, Occupation: Employee, residing at Flat No.1512, Shapoorji Pallonji, Crest Joyvile Bollinj, Virar West, Palghar, Maharastra-401303. Temporarily came down to Vijayawada, NTR District, AP., do hereby solemnly affirm and sincerely declare and state on oath as follows:

I have lost **my Original P.G.(M.Tech - Traffic & Transportation Planning) Certificates vide Roll No: M180051CE** which was issued by National Institute of Technology, Calicut in the year: 2020.

On **25-08-2024**, i came to my relatives house at D.No. 43-206/1-23A/1, Postman Rama Chandra Rao Street, Indiranaik Nagar, Ajitsingh Nagar, Vijayawada-520015 and i have stayed for 10 days in this address along with my P.G. Original certificates. I have lost these original P.G.Certificates on 01-09-2024 in the floods in this area of Ajitsingh Nagar Police Station Limits, Vijayawada. These certificates were need to my future endeavour.

I further declare that i didn't pledged/mortgaged the above said certificates at anywhere. Hence i am requesting the concern authorities to kindly take the necessary action, basing on the strength of this affidavit, for which purpose i hereby making this declaration.

All the facts stated above are true to the best of my knowledge, belief and information. If me found false in future, i shall be liable for the proceedings which will be taken by you.

Dodla Lakshmana Rao - Advocate
Cell: 9550088386

పేరుమార్పు / సవరణ

అబ్దుల్ మహబూబ్ సుభాని, నివాసం: ప్లాట్ నెం. 103, శ్రీనిలయం, బైపాస్‌రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా. ఆంధ్రప్రదేశ్. నా కుమార్తె యొక్క పూర్వపు పేరు మొహమ్మద్ శమ్సియ ఫాతిమ. ఇప్పుడు క్రొత్తగా పేరు మార్చిన తర్వాత అర్షియ ఫాతిమ D/o అబ్దుల్ మహబూబ్ **(ARSHIYA FATHIMA D/o ABDUL MAHABUB SUBHANI)** గా మార్చడం జరిగినది. కావున నేటి నుండి నా పేరును అర్షియ ఫాతిమ, D/o: అబ్దుల్ మహబూబ్ సుభానిగా పిలవబడును. ఆధార్‌కార్డులో పేరు మార్పు కొరకు.

డాక్యుమెంట్లు పోయినవి

నేను రొండ్ల నాగిరెడ్డి తండ్రి : వెంకటేశ్వరరెడ్డి (లేటు), నివాసం : 39-9-47, ఎస్.వి.ఎస్. వారి వీధి, లబ్బీపేట, విజయవాడ. డాక్యుమెంట్ నెం. 1743/2012, ఆర్.ఎస్.నెం. 537/1, 537/7, 538/1ఎ, 538/1బి, 538/1సి, 538/1డి, 539/2 గల స్థలం డాక్యుమెంట్ ది. 4-12-2024 తేదీన లబ్బీపేట, ఎం.జి.రోడ్డునందు బండి ప్రక్కన ఆపి టిఫిన్ చేసి వచ్చి చూడగా డాక్యుమెంట్లు వున్న కవర్ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబర్‌కి ఫోన్ చేసి అప్పగించవలసినదిగా కోరుతున్నాము.

సెల్ నెం : **9390398952**

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో – మచిలీపట్నం

ఇ.పి.నెం.40/2019 ఇన్ ఓ.యస్.నెం. 80/2017

బిట్వీన్ :
మిరియాల రమేష్ .... డి.హెచ్‌ఆర్
మరియు
కన్నెగంటి శ్రీరామచంద్రమూర్తి .... జె.డిఆర్

టు :
జె.డిఆర్ : కన్నెగంటి శ్రీరామచంద్రమూర్తి, తండ్రి : కోటయ్య, హిందూ, వయస్సు 62 సం.లు, డోర్ నెం. 21/381, వినాయక గుడి వీధి, భాస్కరపురం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

పై నెంబరు ఇ.పిలో జె.డిఆర్ అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా వేలం నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొననందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసును ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.6-1-2025వ తేదీన ఉదయం 10.30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగాగాని, మీ వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు, లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని ఇందుమూలముగా జె.డిఆర్ అయిన మీకు తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 06-01-2025

మచిలీపట్నం
తేదీ: 26-12-2024

సి.హెచ్. గోపీకృష్ణ
న్యాయవాది, మచిలీపట్నం
సెల్ నెం. 9848117019

మహారాజశ్రీ విజయవాడ 14వ అదనపు డిస్ట్రిక్ట్ మరియు అదనపు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో...

G.W.O.P.NO. 64/2024

BETWEEN:
Ardhalapudi Santhi @ Katamneni Santhi ... పిటీషనర్
AND
Nil ... రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌లో పొందుపరచిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలో పిటీషనర్ యొక్క మైనర్ బాబు అయిన కాటంనేని ఓషో భాగమును అమ్ముటకు పర్మిషన్ ఇవ్వమని శ్రీ కోర్టు వారి ఎదుట పై నెంబరు దావా పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరైనా ఆక్షేపణలు వున్న వారు వాయిదా తేది. 29-01-2025 ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, లేదా మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించబడును.

SCHEDULE

Item No.1: Krishna District, Gannavaram R.D., Gannavaram Mandal, China Outupalli Grama Panchayat Area, China Outupalli Village, R.S.No. 177/1A, 177/1B, 177/1C total an extent of 7242-13 Sq. Yards of vacant house site is **bounded by: East:** Some extent of our company land and land of Kalagara Roshini and others, **South:** L.P.No. 37/2008 belongs to the plot no. 295 property layout with a width of 40 ft. Road, plot no. 296 and plot no. 315, property layout with a width of 40 ft. Road and land of Thalluri Annamayya and others and some extent of property belongs to R.S.no. 177/1E. **West:** Land of Alla Malleswara Rao, **North:** Land of Alla Suseeladevi. within the above boundaries an extent of 41 sq. yards or 34-28 sq. mts out of an extent of 7242-13 sq.yards or 6055-35 sq.mts land.

Item No.2: Construction of house in Flot No.313 situated in 2nd floor in the name of "Srinivasam" which belong to the Item no .1 of the above property is **bounded by: East:** Some extent of open to sky and some extent of corridor. **South:** Open to sky., **West:** Open to sky., **North:** Property belongs to Flat No. 314. Total an extent of 1070-18 Sq. fts. Of constructed flat with all accessories and easement rights.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది. 29-01-2025

Chinnapureddy Ravi
Vaddi Balaji
పిటీషనర్ తరపు న్యాయవాదులు, విజయవాడ

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.69/2014

Between:
వాది : పెచ్చెట్టి నరసింహమూర్తి అండ్ అనదర్
Vs
ప్రతివాదులు : పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ (డైడ్) అండ్ అదర్స్
3. పెచ్చెట్టి చంద్రకళ, W/o.దొమ్మేటి నాగేశ్వరరావు, 1st మేయర్ స్ట్రీట్, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ.
4. గంగ కళ జ్యోతి, W/o.వినయ్, 1st మేయర్ స్ట్రీట్, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ.
5. పెచ్చెట్టి శ్రీనివాస్ కుమార్, S/o.పి.వి.సత్యనారాయణ, 1st మేయర్ స్ట్రీట్, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ.
6. పెచ్చెట్టి శ్రీలక్ష్మి, D/o.పి.వి.సత్యనారాయణ, 1st మేయర్ స్ట్రీట్, మాచవరం డౌన్, చుట్టుగుంట, విజయవాడ.
7. దొంగ మీనాక్షి, W/o.దొంగ శ్రీనివాసరావు, LIG-33, హౌసింగ్ బోర్డు కాలని, పాలకొల్లు.

మీపై పిటీషనరు ఇంజక్షన్ దావా దాఖలు చేయటం జరిగింది. మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినా మీరు తీసుకోకుండా కాలయాపన చేసినందున ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కాబట్టి ది.**09-01-2025**న ఉదయం 10.30 ని॥లకు మీరు వ్యక్తిగతంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని మీ వాదన తెలియ జేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో పై దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.

డి.సుబ్రహ్మణ్యం
పాలకొల్లు అడ్వకేట్, పాలకొల్లు.
ది.25-12-2024 సెల్: 98491 73674

అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)
తేలింది. విశాఖపట్నం, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోన సీమ జిల్లా, రాజమండ్రి, ఏలూరు, కష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, హైదరాబాద్‌లో సుమారు 40 కి పైగా కేసులు ఉన్నట్లు, పలుమార్లు జైలుకు వెళ్లివచ్చినట్లు గుర్తించారు. నిందితుడి వద్ద నుండి రూ.26 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1 లక్ష నగదు స్వాధీనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్ ఎడిసిపి ఎం. రాజారావు తదితరులు పాల్గొన్నారు.



" స్వయంభూ వల్మీకోద్భవ " ఫోన్:- 9701785258, 9701966009

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము, తిరుమలగిరి.

web:www.tirumalagirisvst.com

ఈప్రొక్యూర్‌మెంట్/ టెండర్ / బహిరంగ వేలం పాట ప్రకటన

ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన బహిరంగ వేలం 1 సం॥రం కాలపరిమితికి అనగా ది.04.01.2025 నుండి ది.31.12.2025 వరకు గాను ***ది.02.01.2025 ఉదయం గం.10-00లకు*** దేవస్థానం కార్యాలయం వద్ద టెండర్/ బహిరంగ వేలము దేవదాయశాఖ అధికారుల సమక్షమున జరుపబడును. సదరు బహిరంగ వేలము నందు పాల్గొనువారు ఈ క్రింది ఉదహరించిన విధముగా ప్రథమధరావత్తు ముందుగా చెల్లించి సదరు బహిరంగవేలము నందు పాల్గొనవలయును. ప్రథమ ధరావత్తు సొమ్మును డి.డిల రూపములో కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, తిరుమలగిరి వారి పేరున మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.

వ.నెం.	వేలమువేయు హక్కు వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	భక్తుల తలనీలాలు ప్రోగు చేసుకొను లైస్సెన్సు హక్కు (ఈప్రొక్యూర్‌మెంట్/టెండర్/బహిరంగవేలము)	ది.04.01.2025 నుండి ది.31.12.2025 వరకు	రూ.3,00,000/-
2.	కొండక్రిందవున్న 12 షాపుల యందు కొండపైన 2 షాపుల యందు వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కు (విడివిడిగా పాటలు జరుపబడును) (టెండర్/బహిరంగవేలము)	ది.04.01.2025 నుండి ది.31.12.2025 వరకు	షాపు 1కి రూ.20,000/-
3.	లడ్డూ పులిహోర ప్రసాదముల తయారీ మరియు ప్యాకింగ్ చేసి అప్పగించుట (సీల్డ్ టెండర్)	ది.04.01.2025 నుండి ది.31.12.2025 వరకు	రూ.25,000/-
4.	శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వచ్చు భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచి రుసుము వసూలు చేసుకొను హక్కు లైసెన్సు (టెండర్/బహిరంగవేలం)	ది.04.01.2025 నుండి ది.31.12.2025 వరకు	రూ.10,000/-

1. ఈ పాటలు/టెండర్లు హిందూ దేవదాయ ధర్మాదాయ శాఖ చట్టము మరియు శ్రీయుత కమీషనరు వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి ఖాయపరచబడును.
2. పైన పేర్కొనబడిన పాటలన్నింటికీ హెచ్చుపాట కొట్టివేసిన వెంటనే చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల సదరు పాట రద్దుచేయబడి ప్రథమ ధరావత్తు దేవస్థానమునకు అపరాధము క్రింద చేయబడును. ***హెచ్చుపాట మొత్తమును కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, తిరుమలగిరి వారి పేరున డి.డి/ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.*** షరతులు వర్తిస్తాయి
3. పూర్తి వివరముల కొరకు, షరతులు కొరకు మరియు టెండరు ఫారముల కొరకు మరియు యితర వివరముల కొరకు దేవస్థాన ఆఫీసు కార్యాలయం పనిచేయు వేళలో సంప్రదించి తెలుసుకొనవచ్చును.

ది.26.12.2024
తిరుమలగిరి

చైర్మన్ & ధర్మకర్తలమండలి

సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

అన్ని దానములలో కెల్లా అన్నదానం మిన్న కావున శ్రీ స్వామివారి దేవస్థానములో జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు తమ వంతు విరాళములు యిచ్చి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రసిద్ధ నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే కూచిపూడి నాట్య పతాక స్వర్ణోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మనీ తదితర దేశాల నుండి కళాకారులు నాట్య ప్రదర్శనలతో సిద్ధేంద్రుడు నీరాజనాలు అందుకోనున్నారన్నారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కేంద్ర సాంస్కృతిక శాఖ, రాష్ట్రానికి చెందిన క్రియేటివ్ అండ్ కల్చరల్ కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్ని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు బాయిలర్స్, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, ఇతర మంత్రులు, శాసనసభ్యులు



ప్రారంభించనున్నారని తెలిపారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగచలపతి (వెంకు), కమిటీ సభ్యుల పర్యవేక్షణలో తొలి రోజైన 27వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, 7 గంటలకు నాట్యశిక్షణా శిబిరం, 9 గంటలకు 50 అడుగుల పతాక స్తూపం ఆవిష్కరణ, 9:30 గంటల నుంచి సదస్సులు, రాత్రి 11 గంటల వరకు నాట్య ప్రదర్శనలు ఉంటాయని, 28వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, నాట్య శిక్షణ శిబిరం, సెమినార్ పుస్తకావిష్కరణ, అతిథిల ఉపన్యాసాలు, కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఉంటాయని. చివరి రోజైన 29 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి నగర సంకీర్తన,నాట్య శిక్షణ, సాయంత్రం 2 వేల మంది కళాకారులతో మహా బందనాట్యం ఇతర ప్రదర్శనలు ఉంటాయన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే స్వర్ణోత్సవాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడికి గుర్తింపుతో ప్రతి ఒక్కరూ గర్వపడేలా విజయవంతం చేయాలన్నారు. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే కళాకారుల ప్రదర్శనలకు అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ముగింపు కార్యక్రమంలో ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి: వంగ వీటి మోహనరంగా వర్ధంతిని గురువారం మోపిదేవి సెంటర్లో ఘనంగా నిర్వహించారు. కోసురువారిపాలెం నీటిపారుదల సంఘం అధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు నేతత్వంలో దాతలు కోసూరు నాగమల్లేశ్వరరావు సహకారంతో కాలువగట్ల వెంబడి నివసించే యానాదులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు మోపిదేవి లోకేష్ వార్పు కొండలు కార్యకర్తలు రంగా అభిమానులు పాల్గొన్నారు.

ఎడ్లబండ్లకు జరిమానా

ప్రజాశక్తి-మోపిదేవి: ఎడ్లబండ్లకు జరిమానా విధించడం ఏంటి అని అనుకుంటున్నారా నిజమే గురువారం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. సిఆర్‌జెడ్ పరిధిలో అక్రమంగా కొక్కిలిగడ్డ కొత్తపాలెం రేవు నుంచి ఎడ్లబండ్లపై చల్లపల్లికి ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు మోపిదేవి తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య తన సిబ్బందితో దాడులు చేశారు ఈ బందానికి ఎడ్లబండ్ల తో ఇసుక తరలిస్తూ నలుగురు బేధాబిక్కీ రైతులు దొరికారు మీరు నేరం చేస్తున్నారంటూ ఒక్కో బండికి 1500 రూపాయలు చొప్పున తాసిల్దార్ జరిమానా విధించారు.

అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-బంటుమిల్లి: డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ కేంద్రాల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని దళితులు మేధావులను బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతి ఒక్కరిని కూడా ఇబ్బంది పెట్టి జైల్లో పెట్టే పనిగా బిజెపి ప్రభుత్వం పెట్టుకుందని పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చిన్నారి బాబు మోహన్, కమ్మగంటి సాగర్, రాజశేఖర్, దేవదాసు, రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, వంగల రాజు, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి పంచాయతీలోని రావివారిపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు రావి విజయలక్ష్మికి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు నివాళులర్పించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రావి పిచ్చేశ్వర రావు సతీమణి రావి విజయలక్ష్మి గురువారం మరణించగా విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు రావివారిపాలెంలోని గహంలో విజయలక్ష్మి భౌతిక కాయానికి పూలమాలలతో నివాళి ఘటించి, కుమారునికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కష్ణ, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ నాయకులు కడవకొల్లు నరసింహారావు గురువారం విజయలక్ష్మి భౌతిక కాయానికి



విజయలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సింహాద్రి

నివాళులు అర్పించడంతో పాటు కుమారున్ని పరామర్శించారు. వైసిపి మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), ఎస్సీ సెల్ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, గరికపాటి వెంకటేశ్వరరావు, దివి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లింగం జగదీష్ కుమార్, పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ మాజీ అధ్యక్షుడు నందిగం శ్రీనివాసరావు, రావి రాంప్రసాద్, బాపట్ల కిషోర్, మెండు వీరబాబు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

జనావాసం మధ్య మద్యం విక్రయాలు

ఇబ్బందులు పడుతున్న మహిళలు

ప్రజాశక్తి-చల్లపల్లి: మంచినీరు దొరకని గ్రామాలు ఉండొచ్చేమో కానీ మద్యం దొరకని గ్రామం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. చల్లపల్లి మండలంలో ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు నిర్వాహకులు కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని నాలుగు మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు మద్యం తరలిపోతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శిస్తున్నారు. మచిలీపట్నం రోడ్డులో ఒక ప్రైవేట్ సూపర్ బజార్ కు ఆనుకుని రెండు మద్యం షాపులు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం సూపర్ బజారుకు వస్తున్న వినియోగదారుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న మద్యం బాబులు. ఇటీవల అదే ప్రదేశంలో ఒక మహిళ పట్ల మద్యం షాపులో మద్యం సేవిస్తున్న వ్యక్తి అనుచితంగా ప్రవర్తించిన సంఘటన జరిగిన అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని మద్యం షాపులు ఉండడంతో మద్యం సేవించిన మందుబాబులు ఒక్కసారిగా రోడ్లపైకి వస్తుండడంతో చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒక సినిమా థియేటర్ సమీపంలో ఏర్పాటుచేసిన మద్యం షాపు నుండి రాత్రి,పగలు తేడా లేకుండా బెల్టు షాపులకు యాజమాన్యం మద్యం తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని మహిళలు మండిపడుతున్నారు. లక్షలకు లక్షలు ప్రభుత్వానికి



జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్స్

చెల్లించి, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయకపోతే మా పరిస్థితి ఏమిటి అని దుకాణాదారులు ప్రశ్నిస్తున్నారు. మద్యం అమ్మకపోతే లాభాలు ఎలా వస్తాయని దుకాణాదారులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం షాపు పక్కనే మందుబాబులకు సకల సౌకర్యాలు సమకూరుస్తున్న షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్‌కు , అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ 2023 డిసెంబర్ నెల సమ్మె కాలం జీతం, అలాగే 2024 జనవరి నెల సంక్రాంతి పండగ బోనస్ రూ.వెయ్యి, 2024 ఫిబ్రవరి నెల హెల్త్ అలవెన్స్ ఆరు వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఫిబ్రవరిలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్వలి, సరళ, రత్నకర్ణ, వెంకటరెడ్డి, సాంబయ్య, విజయ పాల్గొన్నారు.

ఏపి ఎన్‌జిఒ తూర్పు కృష్ణా అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ తూర్పు కష్ణా జిల్లా అధ్యక్షుడిగా ఆకురి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు ఎన్నిక అయినట్లు రాష్ట్ర నాయకత్వం తెలిపింది. అబ్జర్వర్గా రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల



సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, రానున్న ఎన్నికల్లో అన్ని శాఖల నుండి అసోసియేషన్ లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. వృత్తిపరంగా సమస్యలు ఎదుర్కొనే ఉద్యోగులు ఎప్పుడైన ఎన్జీఓ హోమ్‌కి వచ్చి తెలియజేయాలని సమస్య తీవ్రతను బట్టి పై కమిటీకి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



భూ సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం సావరగూడెం గ్రామానికి చెందిన అంగజాల కనకదుర్గ తన భూమి సమస్య పరిష్కరించాలని గురువారం తహసిల్దార్ శివయ్యకు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. కనకదుర్గ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తన భూమిని ముస్తాబాద్ కు చెందిన స్టాలిన్ అనే వ్యక్తి అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడని, దానికి సంబంధించి నకిలీ పత్రాలు సష్టించాడని చెప్పింది. సావరగూడెం గ్రామానికి చెందిన రైతు ఏ. నాగేశ్వరరావు వద్ద తమ కుటుంబ సభ్యులు రాసిన ఖాళీ స్టాంపు పేపరు ఉందని, దానిని స్టాలిన్ తీసుకుని నకిలీ పత్రాలు సష్టించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. స్టాలిన్ వద్ద పది లక్షల రూపాయలు తమ కుటుంబ సభ్యులు తీసుకున్నారని అందుకుగాను 1.09 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. అక్రమ కాగితాలతో తమ భూమిని గుంజుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, ఈ భూమికి సంబంధించి పూర్తి వివరాలు పరిశీలన చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె కోరింది. 14 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం జరగలేదని, మీరైనా అన్యాయం చేయాలని తహసిల్దారును ఆమె కుటుంబ సభ్యులు వేడుకున్నారు.



అంతర్ విశ్వవిద్యాలయాల నెట్‌బాల్ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల నెట్ బాల్ టోర్నమెంట్లో తమ కళాశాల నెట్బాల్ జట్టు అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి యూనివర్సిటీ ఛాంపియన్‌గా నిలిచి, త్వరలో రాజస్థాన్‌లో జరగబోయే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. తమ విద్యార్థులు వై.సాయి, ఎస్.కె. యాసీన్, బి.దుర్గాప్రసాద్, కె.అభిషేక్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును అభినందించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ వీరిని అభినందించారు.



టిసిఎస్‌కు కెబిఎన్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టి.సి.ఎస్. నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఏడాదికి రూ.2.8 లక్షల ప్యాకేజ్ తమ విద్యార్థులు అందుకున్నారని తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అభినందించారు. పట్టుదలతో ఉద్యోగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వికసిత్ భారత్ మెగా జాబ్‌మేళాపై ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సూచనల మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో వికసిత్ భారత్ మెగా జాబ్‌మేళా కరపత్రాల పంపిణీ గురువారం పశ్చిమ నియోజక వర్గం తెలుగు యువత అధ్య క్షుడు ఆర్.మాధవ్ ఆధ్వ



ర్యంలో కెబిఎన్ కాలేజీ, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్, గాంధీజీ మహిళా కళాశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతూ ఈ నెల 28న శనివారం మొగల్రాజపురం సిద్ధార్థ స్కూల్లో జరగబోయే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి 37వ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల గంగాధర్ రెడ్డి, తెలుగు యువత నాయకులు ధనేకుల హరికృష్ణ, బబ్బూరి శ్రీనివాస్, సాయి చరణ్, కోసూరి నూకరాజు, పూజల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నివాసాల మధ్య చెత్త వేయెద్దు : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్ నగర్ 59, డివిజన్ 70, 71 బ్లాక్ చివర 'జి' ప్లస్ త్రీ ఇళ్ల వద్ద ప్రజలు నివసించే ప్రాంతంలో టన్నుల కొద్ది చెత్త వేస్తున్నారని ఆ చెత్త మొత్తాన్ని తొలగించాలని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు అన్నారు. ఆ ప్రాంతంలో ప్రజలు చెత్త వల్ల వచ్చే దుర్వాసనతో పాటు రోగాల బారిన పడటంతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం నాయకులు 59 డివిజన్‌లోని 70,71 బ్లాక్‌ల పరిసర ప్రాంతాల్లోని చెత్త డంపింగ్ ప్రాంతాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో చెత్తను డంప్ చేస్తున్నందున దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నారన్నారు. దీనికి తోడు తినే తిండి కూడా దుర్వాసనతో తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దోమలు విపరీతంగా పెరిగిపోయి, రాత్రి సమయంలో నిద్రలేని పరిస్థితులున్నాయన్నారు. ఇటువంటి ఇబ్బందికర



చెత్త డంపింగ్‌ను పరిశీలిస్తున్న దుర్గారావు, ఇతర నాయకులు

పరిస్థితులను గతంలో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు తెలిపినా పట్టించుకోవటం లేదని తెలిపారు. ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్ నిలిపివేయాలని, డంపర్ పిన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.పున్నారావు, మురహరి, బి.వివేకానంద, ఎస్‌కె బాజీ, ఎస్‌కె మౌలాలి స్థానికులు పాల్గొన్నారు.

'నమో అదాని... కరెంట్ కహాని' బుక్‌లెట్ విడుదల



బుక్‌లెట్ విడుదల చేస్తున్న సత్యబాబు, నారాయణ, సూరిబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వరవ్యంలో నమో ఆదానీ – కరెంట్ కహాని బుక్లెట్‌ను విడుదల చేశారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో గురువారం కొత్తపేటలోని మోటూరి హనుమంతరావు శ్రామిక భవన్‌లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ నమో ఆదాని కరెంటు కహాని బుక్లెట్ మరియు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు కరెంట్ చార్జీలు పెంచమని చెప్పి, నేడు అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీల పేరుతో అధికంగా వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ట్రూఆఫ్ చార్జీలను తగ్గించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు, కార్యదర్శి వర్గ సభ్యులు కే సూరిబాబు, ఈవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ట్రూ అప్ చార్జీల భారాలు రద్దు చేయాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. గురువారం పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ మహంతిపురం ఖాదరవీధుల్లో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 50వ డివిజన్ కార్పొరేటర్, పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ విద్యుత్, ఇంధనపుం, ట్రూ అఫ్ చార్జీలు భారాలు రద్దు చేయాలని, ఫ్రీ ఫెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ



నిరసన తెలుపుతున్న సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, స్థానిక మహిళలు

సభ్యులు పి.రాజు, ఏ.శ్రీనివాస్, ఎం.రమణమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



సాయం అందజేసిన దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన జన సైనికుడు గడ్డం మహేష్ ఇటీవల మృతిచెందాడు. మహేష్ కుటుంబానికి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సామినేని ఉదయభాను సూచన మేరకు శోకత్ అలీ చొరవతో ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు తులసి బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి పొట్లకాయల నాగయ్య పాల్గొన్నారు.

లక్ష్మీకాంత కవి జయంతోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సత్య హరిచంద్రీయము నాటకాన్ని రచించి లక్షల ప్రదర్శనలు, వేల మంది కళాకారులకు జీవనోపాధి కల్పించిన బలిజేపల్లి లక్ష్మీకాంత కవి 143వ జయంతోత్సవం పట్టణంలోని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో నిర్వహించారు. శ్రీ సూర్య తేజ నాట్య మండలి రంగస్థలనటులు పంచాది రమణావు అధ్యక్షతన కవి చిత్రపటానికి కళాకారులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో నాటక రంగంపై పరిశోధనలు జరిపి గౌరవ డాక్టరేట్ పొందిన నిభానుపూడి సుబ్బరాజు, తెలుగు సాహితీవేత్త, ప్రవచకులు, పాంచ జన్య, డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, కళాకారులు నంబూరి చలపతిరావు, జగ్గయ్యపేట శ్రీ కళా వేదిక కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రముఖ కవి బత్తుల బ్రహ్మయ్య, సరికొండ నరసరాజు, సీనియర్ కళా



మాట్లాడుతున్న సుబ్బరాజు

కారుడు, విశ్రాంత ఉపాధ్యాయులు గుదే సూర్య నారాయణ రావు పాల్గొన్నారు. అనం తరం కళాకారులందరూ సత్య హరిశ్చంద్ర నాటకంలోని పద్య పఠనం చేశారు.

ఉద్దాం సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఉద్దాం సింగ్ జయంతి కార్యక్రమాన్ని జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక గీతమ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జెవివి సీనియర్ సభ్యులు కె.పాపారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.బి చారితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు. జెవివి మండల అధ్యక్షులు డి.సుధాకర్ మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ దుర్ఘటనకు కారణమైన డయ్యర్‌ను చంపిన ఘనత ఉద్దాంసింగ్‌కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌కు వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన మల్నీడి లహరి పెండ్లి సందర్భంగా వారి తల్లిదండ్రులు రామారావు, పద్మజ పట్టణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు గురువారం రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ సుబ్బరాజు భవన్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ దేశానికి స్వేచ్ఛా, సంపూర్ణ స్వతంత్రాలు కావాలని బ్రిటిష్ సామ్రాజ్య వాదులపై పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలో అడుగు పెడుతున్నందుకు తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ దేశవ్యాప్తంగా శత వార్షికోత్సవానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శులు యర్రసాని జోసఫ్, అంజూరి సూరిబాబు, 42వ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య, స్థానిక నాయకులు బాపనపల్లి ఆంజనేయులు, బి.రవి, రంగారావు, కొత్తపల్లి పిచ్చయ్య, దోమతోటి రాంబాబు, డి.రంగారావు, నారిండి కిషోర్, పి. విజయ్ పాల్గొన్నారు.


తిరువూరులో...

తిరువూరు : భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు తిరువూరు సుంకర వీరభద్రరావు భవనంలో గురువారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య పతాకావిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిపిఐ నాయకులు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎస్‌కె.నాగుల్ మీరా, మాలపాటి ఉదయ్, శుభాని తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ జెండా ఆవిష్కరిస్తున్న పంచదార్ల దుర్గాంబ

విద్యుత్ భారాలపై కరపత్రాలు పంపిణీ


ఉంగుటూరులో...

ప్రజాశక్తి-ఉంగుటూరు: విద్యుత్ సర్దుబాటు చార్జలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రజలంతా కలిసి రావాలని సిపిఎం బాపులపాడు మండల నాయకులు తోట సాంబశివరావు అన్నారు. గురువారం మండలం లోని మల్లవల్లి గ్రామంలో విద్యుత్ సర్ధుబాటు చార్జల పేరుతోప్రజలపై వేస్తున్న భారాలను వివరిస్తూ సిపిఎం క్రిష్ణా జిల్లా కమిటీ ముద్రించిన కరపత్రాలను గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లవల్లి సెంటర్లో సాంబశివరావు ప్రజలతో మాట్లాడుతూ ఈ నెల నుండి కరెంట్ చార్జలు పెంచారని ఈ పెంచిన ఛార్జిలు (2022-23) సంవత్సరాలలో వాడుకున్న కరెంటుకు ఆనాడు బిల్లులు చెల్లించినా సర్దుబాటు చార్జలు చెల్లిచాలనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 6072 కోట్ల రూపాయల భారం కూటమి ప్రభుత్వం ప్రజల పై వేసిందని ఇదే కాకుండా వచ్చే జనవరి నుండి మరో 9414 కోట్లు ప్రజల పై బారం వేయడానికి రంగం సిద్ధం చేసిందనీ మొత్తంగా ఆరు మాసాల్లోనే ప్రజల నుండి 15686 కోట్లు వసూలు చేయడం లక్షయంగా బారాలు వేస్తుదని స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ వ్యవస్థను చిన్నా బిన్నం చేయడంతో పాటు భవిష్యత్ లో మరిన్ని భారాలు వేయడానికి సిద్ధపడుతుందని దీనికి వ్యతిరేఖంగా రానున్న కాలంలో సిపిఎం చేసే పోరాటాల్లో అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.మధు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో వేసిన విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జనం పోరాటాల్లోకి రావాలని కోరుతూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో బండారుగూడెంలో కరపత్రాలు పంపిణీ చేశారు. బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామ నాయకులు లెనిన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం సాగుతోంది. ఆయన మాట్లాడుతూ.. కరెంట్ చార్జీలు పెంచబోమని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కరెంట్ సర్దుబాటు చార్జీలు స్మార్ట్ మీటర్లు ప్రజలపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.


గన్నవరంలో...

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి: శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సహకారంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీటీసీ మేకా సత్యనారాయణప్రసాద్ (బంగారుబాబు) తెలిపారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలు ఎస్సీ కాలనీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.6 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మించారు. ఈ నిర్మాణ పనులను ఎంపీటీసీ బంగారుబాబు ప్రారంభించి పరిశీలించారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు విస్తృత అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కనుమూరి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు జంపాన మణి, స్థానికులు పాల్గొన్నారు.





కళ్లజోళ్ల పంపిణీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వారి ఆదేశానుసారం జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కళ్లజోళ్లు పంపిణీ చేసేందుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.శర్మిష్ట తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని డిబిసిఎస్ ఆఫీసును లేదా krishna.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.శర్మిష్ట ఆ ప్రకటనలో తెలిపారు.

పోరుబాటను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

పోరుబాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటప్రోలు నాగు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 27వ తేదీ గుడివాడలో నిర్వహించు విద్యుత్ ఛార్జీల పెంపుపై పోరుబాట కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు అందరూ తరలిరావాలని కోరారు. గురువారం గుడ్లవల్లేరు సెంటర్లో ని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జాన్ బెన్నీ పోస్టల్ రాజు మురళి, కిషోర్ తదితర పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: వేములపల్లి కోదండ రామయ్య కాలేజీ ఉద్యోగి బాల శ్రీనివాసరావు గురువారం పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. చలిగాలుల నుండి రక్షణ కోసం ముసలి వాళ్లకు దుప్పట్లు, మహిళలకు చీరలు అందజేశామని చెప్పారు. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని ప్రవాస భారతీయురాలుగా ఉన్న తన చిన్న కుమార్తె ద్వారా ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు.



రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాశక్తి-పెడన: పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని రైతులందరికీ అందుబాటులోను ఉంటామని ఇన్చార్జి తహశీల్దార్ కూనపురెడ్డి అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నందమూరి గ్రామంలో సర్పంచ్ పరసా నరసింహారావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వాటిని పరిష్కరించేందుకే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సర్పంచ్ నరసింహారావు మాట్లాడుతూ పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో నందమూరు, పెదనందమూరు, జయంతి కాలనీ, కోటవారిపాలెం గ్రామాల నుంచి మూడు దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్ఐ ఈడే విజయలక్ష్మి పాల్గొన్నారు.

50 మందికి దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. లయన్ డాక్టర్ యలమంచి గోపీచంద్ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ సభ్యులు సూరపనేని పరంధామయ్య, ఎం పెరుమాళ్ళు, జి రామకష్ణ, జంగం మోహనరావు, వల్లభనేని వెంకట్రావు పాల్గొన్నారు.





భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం పురుషోత్త పట్నం శివారులో నిర్మిస్తున్న భక్తమార్కండేయ సామాజిక నూతన భవనానికి విజయవాడకు చెందిన తేలు శివ క్రాంతి వరప్రసాద్ దంపతులు లక్ష రూపాయల చెక్కును గురువారం అందజేశారు. తన మనవడు తేలు శివ అభినవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక నూతనభవన నిర్మాణ బాధ్యులకు రూ. లక్ష చెక్కు అందజేసినట్లు తాత తేలు కృష్ణ దంపతులు తెలిపారు. ఈ మేరకు మార్కండేయ సామాజిక భవన నిర్మాణ బాధ్యులైన పూర్వ వైస్ ఎంపిపి సామల ఆంజనేయులు, దామర్ల నారదమునియ్య, కౌతరపు రామకష్ణ, నందం బుజ్జిబాబు తదితరులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

జగన్‌కు ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన వేదిక అసెంబ్లీ అని, ముఖ్యమంత్రి చంద్రబాబును చూసే ధైర్యం లేక పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావడంలేదని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. గురువారం రామవరప్పాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రజాదర్బార్ నిర్వహించడం హాస్యాస్పదమని ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను జగన్ సొంత నిధులతో పరిష్కరిస్తారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే మైక్ ఇవ్వడం లేదంటూ అసత్యాలు చెబుతున్నారని, జగన్‌కు మైక్ ఇవ్వరేమోనన్న ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని, శాసనసభను అవమానించడమే అన్నారు. 1994లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లేనప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు శాసనసభకు వచ్చారని గుర్తు చేశారు. శాసన మండలికి వైసీపీ సభ్యులు ఎందుకు వెళ్తున్నారని, రాజ్యసభలో, లోక్ సభలో వైసిపికి ప్రధాన ప్రతిపక్ష హోదా లేనప్పటికీ అక్కడికి ఎందుకు వెళ్తున్నారని యార్లగడ్డ నిలదీశారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసివేయడానికీ అప్పటి ముఖ్యమంత్రిగా వున్నా జగన్ సర్వశక్తులు ఒడ్డారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. జగన్ తీరుతో వారి పార్టీ సభ్యులు కూడా బాధపడుతున్నారని కొత్తగా ఎమ్మెల్యేగా గెలుపొందిన వారు శాసనసభను చూస్తామా లేదా అని మదనపడుతున్నారని వ్యాఖ్యానించారు. బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇస్తే ప్రజలు తిరస్కరించారని, అందుకు ప్రజలను నిందిస్తారా అని మండిపడ్డారు.



భూసమస్యలపై అర్జీలు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: రెవెన్యూ సదస్సులో భూ సర్వే నెంబర్లు మార్పు గురించి తాసిల్దార్ బి లోకరాజును సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు వివరణ కోరారు. మండలంలోని ఉలవలపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవిన్యూ సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆ గ్రామ సర్పంచ్ కన్య భాస్కర రావు తన పంట భూమి సర్వే నెంబరు రీ సర్వే నెంబరు వేర్వేరుగా ఉన్నాయని తెలుపగా దానిపై తాసిల్దార్ చీఫ్ సెక్రటరీకి అర్జీ సమర్పించుకోవాలని వివరించారు. రైతులు, గ్రామ ప్రజలు వారి భూ సమస్యలపై అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఎం ఆర్ ఐ పి శివకుమార్, వీఆర్వో మల్లికార్జునరావు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిపిఐ శత వార్షికోత్సవ దినోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ: పేదలకు అండదండలుగా నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండానేనని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ 100వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు అర్పించి పేదలకు అండదండలుగా నిలిచి పార్టీని బలోపేతం చేశారన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, రైతు నాయకులు గుడిపూడి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం: గన్నవరం సిపిఐ కార్యాలయంలో ఎర్రజెండాను సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం ఎగురవేశారు. బుద్దవరం కొండా వీరస్వామి, గొల్లనపల్లి పొన్నం సాంబశివరావు, బీబీ గూడెంలో మాచినేని సాంబశివరావు ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెద్దు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు పిల్లలమర్రి ఆదర్శం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి దాదాపు 20 సంవత్సరాలుగా జగ్గయ్యపేట శాసనసభ్యులుగా పనిచేసిన పిల్లలమర్రి వెంకటేశ్వర్లును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాస రావులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిల్లలు మరి 25 వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక డిపో సెంటర్లో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం ప్రప్రధమ శాసనసభ్యులుగా పనిచేసి జగ్గయ్యపేట ప్రాంత అభివద్ధికి ఆయన చేసిన కషి మరువలేనిది అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని కార్మికులు, కర్షకులకు ఎన్నో సమస్యలను పరిష్కరించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, నీలకంఠం శివప్రసాద్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: కృష్ణా స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సెంట్రల్ స్కూల్ వద్ద 170 మంది పేదలకు దుప్పట్లను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. స్విమ్మర్స్ దాతృత్వాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు జి.వి.మహేష్, చెరుకూరి రమేష్, యన్నాకుల రమేష్, సెక్రటరీ చింతలచెర్వు హుస్సేన్, ట్రెజరర్ గునుగు భాస్కర్, సత్యశ్రీనివాస్, యలదండి శ్రీనివాసరావు, మధు, నరసింహా రావు, హరి, స్టీల్ ప్లాంట్ రామ చంద్ర నాయక్, తుపాకుల పిచ్చయ్య, రామకష్ణ, అల్లి శ్రీనివాస రావు, కాపా హరి తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 14వ వార్డు విలియంపేటలో బాబూరావు గారి విగ్రహం వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.4 లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటుకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నకరికంటి వెంకట్, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి కన్నే బోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జి బాబు, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, నర్సింహారావు, పురపాలక సంఘ ఇంచార్జ్ కమిషనర్ పివిఆర్ త్రినాథ్, డిప్యూటీ ఇంజనీర్ కలీముల్లా, అసిస్టెంట్ ఇంజనీర్ ఇసాక్ అహ్మద్ పాల్గొన్నారు.



కొండపల్లిలో అర్బన్ మార్కెట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మెప్మా ఆధ్వర్యంలో స్థానిక బి కాలనీ సెంటర్‌లో గురువారం అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ మార్కెట్ లో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేశారు. అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన లభించింది. మార్కెట్‌ను పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటేశ్వరమ్మ పర్యవేక్షించారు. మెప్మా సిఎంఎం శ్రీధర్, సీవో వెంకట నరసమ్మ, వెంకయ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : అనారోగ్య కారణంగా ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకుని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి బిల్లులతో దరఖాస్తు చేసుకొనుగా మండలంలోని కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన షేక్ నాగుల్ బి తండ్రి మౌలాలికి 21,000 షేక్ మహబూబ్ సుభానికి 30 వేలు రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి పెద్ద నాగేశ్వరరావుకు 38,961 కొండూరు గ్రామానికి చెందిన దేవినేని కుమారి కి 1,62,000 మాగల్లు గ్రామానికి చెందిన చల్లపల్లి పెద్దవీరయ్య కు 45,488 రూపాయల చెక్కులను మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి) పంపిణీ చేశారు.

సమ్మె కాలపు హామీలను అమలు చేయాలి : మున్సిపల్ వర్కర్స్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ గత సమ్మె కాలపు హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2 లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలో పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పట్టణ జనాభా పెరిగిన నేపథ్యంలో కార్మికుల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులు పెట్టుకునే విధానంలో కూడా ప్రస్తుతం పని చేస్తున్న కుటుంబాల నుండి కార్మికుల్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో రిటైర్మెంట్ అయిన ఐదుగురు కార్మికులకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జీతాలు ఎక్కువ కటింగ్ అవుతున్న నేపథ్యంలో కార్మికులకు



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫాం ఇవ్వాలని, 15 రోజులు శెలవు దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు, సెక్రటరీ జి.సురేష్ ఉపాధ్యక్షులు దేవుళ్ల రమణ రత్నారావు, జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్ నాగేశ్వరరావు మణికంఠ సభ్యులు శ్రీను, రాజు, నోజ్ శివరామకృష్ణ, సూర్య లక్ష్మీ అప్పలమ్మ, నాగమణి నూకరత్నం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ నదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని నందిగామ తహసిల్దార్ ఎం సురేష్ అన్నారు. మండలంలోని మునగచెర్ల గ్రామంలో గురువారం పంచాయతీ ఆఫీస్ వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఎమ్మార్వో ఎం సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం సురేష్ ఆర్ ఐ లావణ్య రీసర్వే డ్యూటీ డిటి సర్వేర్ రాంబోజి నాయక్ వీఆర్ఓ గంగరాజు. గ్రామ సర్పంచ్ పొంగులూరు నరసింహయ్య సీనియర్ నాయకుడు కొల్లూరు నాగేశ్వరరావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

జగ్గయ్యపేట : మండలంలోని పోచంపల్లి గ్రామంలో గురువారం గ్రామ రెవిన్యూ సదస్సు తహశీల్దార్ మనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో సర్వే కొరకు -4 , పాస్ బుక్ కొరకు -8, మొత్తం 12 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముల్లంగి రామకృష్ణారెడ్డి, ముల్లంగి మల్లేశ్వరరెడ్డి, సిహెచ్.నర్సిరెడ్డి, బి.వెంకటరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి షేక్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి డి.మంగ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే కొరకు -4 ,పాస్ బుక్ కొరకు -8, మొత్తం 12 అర్జీలు అందాయని తెలిపారు.

మైలవరం : గ్రామాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తుందని తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని దాసులుపాలెం గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు సక్రమంగా పట్టాలందకపోయినా ఆ భూములను చూపించకపోయిన అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల నుంచి వచ్చిన వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఎఎంసి మాజీ చైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వంగవీటి రంగా వర్ధంతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమం గురువారం రాయల్ హోటల్ సెంటర్లోని రంగా విగ్రహం వద్ద 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ సమైక్యంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి పెద్దబాబు, హర్షద్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి కార్యక్రమాలు పలుచోట్ల గురువారం నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన ఆధ్వర్యంలో గురువారం వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పట్టణంలోని కోదాడ రోడ్డులో గల రంగా విగ్రహానికి ఉదయభాను పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, జనసేన నాయకులు ఆవాల భవానీ ప్రసాద్, మాజీ ఎంపిపి మాతంగి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో వైఎస్ఆర్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా కోదాడ రోడ్‌లో గల వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట లోని స్థానిక సత్తుపల్లి రోడ్డులోని లక్ష్మీ థియేటర్ సెంటర్‌లో వంగవీటి మోహన రంగా 36 వ వర్ధంతి సందర్భంగా రంగా మిత్ర మండలి కమిటీ సభ్యులు ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓలేటి దుర్గారావు నందమూరి తిరుమలరావు అబ్బినేని మల్లి తోట కిషోర్ జేటి రాజేంద్ర ప్రసాద్ చింతల తేజ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలో జుజ్జూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీ మోహన్ రంగా 36వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోనే గాంధీ బొమ్మ సెంటర్లో మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అన్నదానం నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ) ఆధ్వర్యంలో కొండపల్లి స్టేషన్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండపల్లి మున్సిపాలిటీలో వైసిపి నాయకులు నిర్వహించారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, ఎంఎ బేగ్, టేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** మండల జనసేన అధ్యక్షులు చింతలపాటి వెంకటకృష్ణ తోట మూల విగ్రహాల సెంటర్‌లో రంగ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. **కంచికచర్ల :** రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్లో గల రంగా విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం.వజ్రయ్య, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణ శివారు అనాసాగరం 20వ వార్డులో వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద కూటమి నాయకులు నివాళులర్పించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో నందిగామ నియోజకవర్గ జనసైనికులు వంగవీటి మోహనరంగా విగ్రహానికి నివాళులర్పించారు. నందిగామ గాంధీ సెంటర్, అనాసాగరంలో ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహాలకు వైసిపి నాయకులతో కలిసి నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే జాబితాలు విడుదల

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీల గణన జాబితాను విడుదల చేసినట్లు గంపలగూడెం ఎంపిడిఒ దాకారపు బాబూరావు తెలిపారు. అందులో భాగంగా అన్ని గ్రామాల సచివాలయాల పరిధిలో ఈ ప్రక్రియ కొనసాగింది. పలు గ్రామాల్లో పర్యటించి బాబూరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయాన్ని సందర్శించిన బాబూరావు గ్రామస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి, శ్రీరామపురం గ్రామంలో రీ సర్వే గురించి రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.సుశీలదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య సర్వేయర్లు శివశంకర్, మురళి, గ్రామ సర్వేయర్లు సర్పంచ్‌లు అట్లూరి శ్రీనివాసరావు, దేవళ్ళ జమలయ్య, నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు (కేషిబాబు), బెల్లంకొండ రవికుమార్ (రాజబాబు), గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భాస్కరరావుకు నివాళులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మాజీ శాసన సభ్యులు కోమటి భాస్కరరావు వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు బొర్రా కిరణ్, భాస్కర్ రావు మనుమడు అప్పసాని సందీప్, ప్రముఖ నాయకులు కఠారి ఉమామహేశ్వర రావు, వేంకటేశ్వరరావు నివాళులర్పించారు. మైలవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న విగ్రహానికి నివాళు లర్పించారు.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : శిక్షణతో కూడిన స్వయం ఉపాధి కోసం డిశంబర్ 27 నుంచి కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు పురపాలక కమిషనర్ రమ్య కీర్తన గురువారం ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, బార్బర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, టీవీ మెకానిక్ ల కోసం అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు 7901610197, 7901610174, 9154818200 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సారాయి తయారు చేస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - విస్సన్నపేట : చంద్రుపట్ల తండాలో ఒక లీటరు నాటు సారాయి, 40 లీటర్ల బెల్లపు ఊటతో సారాయి కాస్తూ ఉండగా బాణావతు రాములు, పింప్లి అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరు పరిచామని సిఐ జె.శ్రీనివాసరావు తెలిపారు.


సారాయి తీస్తుండగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్న దృశ్యం



పారదర్శకంగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 30 వ తేదీన్ నుండి నిర్వహించే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి కష్ణా జిల్లాలో ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల కోసం పోలీసు కానిస్టేబుల్ నియామక శారీరక సామర్థ్య పరీక్షలు ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని ఈ నియామక ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేహదారుఢ్య పరీక్షలు ప్రక్రియ మొత్తం ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, హై స్పీడ్ ఇంటర్నెట్, అడ్వాన్స్డ్ సిస్టమ్స్ మరియు ప్రింటర్స్ ను సమకూర్చుకొని వెరిఫికేషన్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా చూసుకోవాలని తెలిపారు.నియామక ప్రక్రియ మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహించే ప్రతి ప్రదేశం సి సి కెమెరా పర్యవేక్షణ ఉండేలా ఖచ్చితమైన ఏర్పాట్లు చేయాలని, సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.అభ్యర్థులు జిల్లా కార్యాలయంలో అడుగుపెట్టిన దగ్గర్నుంచి ఎవరికి ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ జరిగే అన్ని ప్రదేశాలను సూచించే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రన్నింగ్ ట్రాక్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రతికూల వాతావరణాన్ని సైతం తట్టుకునేలా ఇప్పటికే తయారు చేయడం జరిగిందని, ట్రాక్ వద్ద పూర్తి లైటింగ్ సదుపాయం ఉండాలని సూచించారు. అభ్యర్థులకు టాయిలెట్లను, మంచినీటి సదుపాయం, వైద్య సదుపాయం, ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా వారి వెంట తెచ్చుకునే బ్యాగులు సెల్‌ఫోన్లు పెట్టడానికి మరియు దుస్తులు మార్చుకోవడానికి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని, అవసరమైన వారికి అల్పాహార, భోజన సదుపాయం కల్పించాలని సూచించారు. సెన్సార్ ద్వారా జరిగే ప్రక్రియ మొత్తం సైంటిఫిక్ గా ఎలాంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలని, మ్యాన్యువల్ గా జరిగే ప్రదేశంలో పూర్తి పారదర్శంగా నిర్వహించాలన్నారు. రిక్రూట్మెంట్‌లో పాల్గొనే సిబ్బంది మరియు అధికారులు తెల్లవారుజామున 4 గంటలకే విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.ఎం. సుబ్రహ్మణ్యం, ఆర్.ఐ అడ్మిన్ ఎం. సతీష్ కుమార్, ఆర్.ఐ వెల్ఫేర్ రాఘవయ్య, ఐటి కోర్ ఎస్సై వి. వెంకటేష్, మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌సి కుల గణనపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-ఉయ్యూరు: గ్రామాల్లో ఎస్సీ కుల గణన వివరాలపై సోషల్ ఆడిట్ నిమిత్తం గ్రామ పంచాయతీ వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్టు ఎంపీడీవో జీఎస్ వి శేషగిరిరావు తెలిపారు. కడవకొల్లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దీనికి సంబంధించి జాబితాను గురువారం నోటీస్ బోర్డులో ఉంచారు. జాబితాలో పేరు, అధార్ నంబరు, పుట్టిన తేదీ వయస్సు ఉపకులం, మరుగుదొడ్డి, తాగునీటి సౌక ర్యం, విద్యార్హత, వత్తివ్యవసాయం, ఇతర వివరాలు ప్రదర్శిస్తారన్నారు. షెడ్యూల్ కులాల్లోని ఉప కులాలకు సంబంధించిన అంశముపై అభ్యంతరాలు ఉన్నట్టయితే ఈనెల 31లోపు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని తెలిపారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకుని భూ సంబంధిత, ఇతర సమస్యలు పరిష్కరించుకోవాలని మండల ప్రత్యేక అధికారి వీవీ ఫణికుమార్ అన్నారు. ఆకునూరులో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివరామప్రసాద్, తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్, సర్పంచ్ గోలి వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: గురువారం అయినంపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలపై పది అర్జీలు అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అయినంపూడి గ్రామ సర్పంచ్ ఏనుగ బేబీ, ఎంపీటీసీ సభ్యులు కొడమంచిలి మహేష్ పాల్గొన్నారు.



6 వరకు ఎస్‌సిల సర్వే

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 26వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో లిసోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్‌లి నిర్వహించుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకోసం ఈనెల 26వ తేదీ నుంచి అన్ని గ్రామా, వార్డు సచివాలయాల్లో షెడ్యూల్ కులాల కుల సర్వే డేటాను ప్రదర్శించాలని, ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ఈ సర్వే డేటా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖితపూర్వకంగా తెలియపరచాలని, ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను ఆన్లైన్లో నమోదు చేయడం మరియు డేటాను నిర్ధారణ చేయడం జరుగుతుందని, జనవరి 10వ తేదీన అన్ని గ్రామా వార్డు సచివాలయంలో తుది కుల కులాల సర్వే డేటాను ప్రచురిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 సంవత్సరంలో జనవరి మరియు ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించిన క్యాస్ట్ సర్వే డేటా ప్రకారం సోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు మీ మీ గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించిన సర్వే నివేదిక వివరాలను పరిశీలన చేసుకుని నిర్ధారణ చేసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియచేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎస్‌సి వర్గీకరణపై అభిప్రాయాలు తెలియజేయండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మలకా పట్నం సెంటర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్,ఎం ఈ ఎఫ్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంనకు రాష్ట్ర ఎం ఈ ఎఫ్ జాయింట్ సెక్రెటరీ దేవరపల్లి విక్టర్ బాబు అధ్యక్షత వహించినారు. ఈ నెల 28 ఉదయం 11గంటల నుండి 2 గంటలవరకు స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరుగు రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్కు ఎస్సీ వర్గీకరణ పై తమ అభిప్రాయాలు తెలియజేయవలసిందిగా మాదిగ, మాదిగ ఉపకులాలను కోరారు. గత 30 సంవత్సరాలుగా మందా కష్ణ మాదిగ పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుంది కావున మాదిగ బిడ్డలందరూ విచ్చేసి మాదిగలకు జరిగిన అన్యాయాన్ని, ఎస్సి వర్గీకరణ ప్రాముఖ్యతను రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఫ్ కష్ణా జిల్లా అధ్యక్షులు బొకినేలా నెల కృష్ణ, బీడెల్లి మరియు కుమార్ మాదిగ, మాచవరపు ఆనంద్ కుమార్, ప్రముఖ న్యాయవాది అద్దేపల్లి నిరంజన్ రావు, జూనడి గణేష్, కత్తి సుధీర్ ,మట్ట జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అవనిగడ్డ

కోడూరు మండలం పిట్టలంక గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు తెనాలి రంగారావు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతిచెందగా అతనికి పంచాయతీ శాఖ ద్వారా రావలసిన రూ 15 లక్షల ప్రమాద భీమా రాకుండా ఎగ్గొట్టేందుకు పంచాయతీ అధికారులు ప్రయత్నం చేయక ఆ గ్రామంలోని టిడిపి జనసేన వైసిపి పార్టీలకు చెందిన గ్రామ నాయకులు భట్టిప్రోలు పంచాయతీ చేసి బాధిత కుటుంబానికి సరైన న్యాయం చేయలేదని రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద మార్చురీలో ఉన్న రంగారావు భౌతిక కాయాన్ని సందర్శించేందుకు వచ్చిన యూనియన్ నాయకులు రంగారావు మరణం పట్ల నివాళులర్పించి ఆ కుటుంబానికి తగిన న్యాయం జరగాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రతి గ్రామంలోని పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ చేయించాలని ఆదేశించినప్పటికీ పిట్టలలంక పంచాయతీ కార్యదర్శి ఆ కార్యక్రమం నిర్వహించకపోగా తనకేమీ తెలియదు అంటూ బుకాయిస్తున్నాడని తెలిపారు. కార్యదర్శిని ఈ విషయమై నిలదీయగా ప్రభుత్వ పంచాయతీరాజ్ జీవోల గురించి ఏమీ తెలియదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అటువంటి వారు పంచాయతీ విధులు ఎట్లా నిర్వహిస్తున్నారో కూడా తెలియడం లేదని కార్యదర్శి నిర్లక్ష్యం వల్లే రంగారావు కుటుంబం నష్టపోవాల్సి వస్తుందని యూనియన్ నాయకులు తెలిపారు. అందువల్ల పంచాయితీ విధులలో భాగంగా రంగారావు ప్రమాదవశాత్తు మరణించినందున పైఅధికారులు కలగజేసుకొని కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రంగారావు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. రంగారావు విషయంలో పంచాయతీ వారిని కార్యదర్శిని కాపాడేందుకే ఆ గ్రామ నాయకులు ప్రయత్నం చేశారు తప్ప బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా వారు ప్రయత్నించలేదని యూనియన్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా, పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రసాద్, కార్యదర్శి ప్రభల శేఖర్, సిపిఎం కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్‌రావు, మండల కమిటీ సభ్యులు తాతయ్య పాల్గొన్నారు.

రంగాకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ: మాజీ ఎంఎల్ఏ వంగవీటి మోహన్‌రంగారావు 36వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త అందే శ్రీరామ్‌మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం రంగా విగ్రహానికి అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, కోడూరు అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ పట్టణ అధ్యక్షులు మణికంఠ పాల్గొన్నారు.



జూదరులపై దాడి

ప్రజాశక్తి-గన్నవరం: చెంచుల కాలనీలో కోడిపందాలపై గన్నవరం పోలీసులు దాడి చేశారు. ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో నలుగురు జూదరులతోపాటు రెండు కోడిపుంజులను పట్టుకున్నారు. జూదరుల నుంచి 1750 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదర్లను కోర్టుకు హాజరు పరిచారు.

కాపర్ వైర్ల చోరీ ముఠా అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు: కాపర్ వైర్ కోసం వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మంగళగిరికి చెందిన దొంగలను ముఠాను కంకిపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. కంకిపాడు, బందరు, పామర్రు, మంగళగిరి, పెనమలూరు, సమీపంలో 8 ప్రాంతాల్లో ఈముఠా సభ్యులు వైర్ల ను చోరీ చేశారు. దొంగిలించిన కాపర్ వైర్ విలువ రూ.11 లక్షలు పైనే ఉంటుందని డీఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లు,విల్లాస్ మరియు సోలార్ ప్లాంట్ల వద్ద కాపర్ వైర్లు ను ఈముఠా దొంగిలిస్తూందని, కేసును చేధించిన ఎస్ఐ డి సందీప్ ను పర్యవేక్షిణాధికారి సీఐ మురళీకృష్ణ,అదనపు ఎస్ఐ తాతాచార్యులు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



ఎంపిపి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల ఎంపీపీ వేమూరి రజినీ కుమారి అత్త వేమూరి రాజ్యలక్ష్మి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్ సింహాద్రి రమేష్ బాబు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, పిఏసీఎస్ మాజీ చైర్పర్సన్ వేమూరి రత్నశేఖర్ లతో కలసి ఎంపీపీ, ఎంపీపీ కుమారులు ప్రవీణ్, నవీన్, కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాజ్యలక్ష్మి చిత్రపటానికి రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి వెంకట్రావు, గొర్రెపాటి జగన్మోహనరావు, మధుసూదనరావు, గొర్రెపాటి గోపాలకృష్ణ, దేవినేని విజయ్ కుమార్, ఆకురాతి భాస్కరరావు, రుత్విక్ తదితరులు ఉన్నారు.



రేపు ఏకసభ్య కమిషన్ పర్యటన

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ఈ నెల 28వ తేదీన కష్ణాజిల్లాలో పర్యటించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి బి మోహన్ రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా శనివారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల్లోని ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన వివిధ షెడ్యూల్లో కులాలకు చెందిన ఉద్యోగ సంఘాల వ్యక్తుల సంస్థల నుండి మెమోరాండం విజ్ఞప్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అందువల్ల షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ఉద్యోగ సంఘాలు వివిధ షెడ్యూల్డ్ కులాల సంఘాలు సంస్థలు తమ అభిప్రాయాలు విజ్ఞప్తులు వినతిపత్రాలు ఏకసభ్య కమిషన్‌కు సమర్పించాలని ఎస్‌డబ్ల్యూఓ తెలిపారు.

అరుదైన వ్యాధికి ఎఐఐలో చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మంగళగిరికి చెందిన 18 ఏళ్ల బాలిక అరుదైన ఎముక కేన్సర్‌కు సంబంధించిన ఆస్టియోసార్కోమాకు విజయవంతంగా చికిత్స చేసినట్లు అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు తెలిపారు. నగరంలోని హోస్పిటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రోగి, 18 ఏళ్ల బాలిక, ఎడమ గ్లూటల్ ప్రాంతంలో (పిరుదు) వాపు, డిశ్చార్జింగ్ సైనస్‌తో బాధపడుతోందని తెలిపారు. ఇది ఎక్స్‌ట్రాసోసియస్ ఆస్టియోసార్కోమాగా నిర్ధారణ చేయబడిందని, ఇది ప్రపంచవ్యాప్తంగా 4 శాతం కంటే తక్కువగా ఉంటుందని అన్నారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎఒఐ)లోని మల్టీడిసిప్లినరీ ట్యూమర్ బోర్డ్, బాలిక కోసం సమగ్ర చికిత్స ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. నియోఅడ్జువాంట్ కీమోథెరపీని ప్రారంభించామని అన్నారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఇషాంత్ అయినపూరి, కేన్సర్ కణాలేవీ వదిలివేయకుండా చూసేందుకు కణితి చుట్టూ విస్తృత ప్రాంతాన్ని కత్తిరించి శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించారు. కణితిని తీసివేసిన తర్వాత, శరీరంలోని మరొక భాగం (తొడ) నుండి కండ తీసుకొని, కణితిని తొలగించిన ప్రాంతాన్ని పూడ్చేందుకు వాడి, దాని ద్వారా శస్త్రచికిత్స గాయాన్ని మూసివేయడానికి ప్రత్యేక సాంకేతికతను ఉపయోగించామని తెలిపారు. ఇది గాయాన్ని నయం చేయడానికి, ప్రాంతం రూపాన్ని, పనితీరును పునరుద్ధరించడానికి సహాయపడిందన్నారు. శస్త్రచికిత్స తర్వాత, 18 ఏళ్ల బాలిక ఎలాంటి ఇబ్బంది లేకుండా కోలుకుని, శస్త్రచికిత్స తర్వాత 5వ రోజున ఆమె డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. బాలికకు విజయవంతంగా చికిత్స నిర్వహించడం పట్ల సిటీఎస్ఐ దక్షిణ ఆసియా సిఇఒ హరీష్ త్రివేది, ఏవోఐ ఏపీ ఆర్సీవోవో మహేంద్ర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



బిల్డర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని బిల్డర్స్ అసోసియేషన్ హాల్‌లో గురువారం అసోసియేషన్ డైరీ ఆవిష్కరించారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు డి.పంకజ్ రెడ్డి, స్టేట్ ఛైర్మన్ ఎ.నాగమల్లేశ్వరరావు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పేరుకుపోయిన కాంట్రాక్టర్ల బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. ఇప్పటివరకు 800 కోట్లు రిలీజ్ చేశారని, ఇంకా 2 వేల కోట్లు బకాయిలున్నాయని వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ మాజీ ఛైర్మన్ బి.రాఘవరావు, వల్లభనేని వేంకటేశ్వరరావు, పి.రాజా బాబూ, పలువురు పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - నందిగామ, వీరులపాడు : మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అండర్ 17 బాల బాలికల క్యాడెట్ జట్ల ఎంపిక గురువారం నిర్వహించినట్లు అసోసియేషన్ కార్యదర్శి నాగం సతీష్ తెలిపారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నలుమూల నుండి విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ ఎంపికైన బాల బాలికలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లక్ష ఇంటర్నేషనల్ స్కూల్లో డిసెంబర్ 28, 29 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఇలాంటి రూరల్ ఏరియాలో కూడా ఫెన్సింగ్ లాంటి క్రీడలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ సభ్యులు ధనియాల నాగరాజు, విజయ్ కుమార్ గోగులమూడి, ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి, ఏకత్వ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూర పాల్గొన్నారు.

నిరుపయోగంగా బందుల దొడ్డి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని బందుల దొడ్డి నిరుపయోగంగా ఉండటంతో విషసర్పాలకు నిలయంగా మారింది. సుమారు ఐదు దశాబ్దాల క్రితం పాత మసీదు వీధి హాజీపేటలో ప్రభుత్వానికి సంబంధించిన 10 సెంట్లు స్థలంలో బందుల దొడ్డిని పంచాయతీ వారు నిర్వహించేవారు. పశువులు, మేకలు, రైతుల పంట పొలాలను నాశనం చేస్తే ఆ పశువులను తీసుకొచ్చి బందుల దొడ్డిలో ఉంచేవారు. ఆ పశువులకు సంబంధించిన రైతులు వస్తే పశువులకు జరిమానా వేసి వదిలేవాళ్లు. ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చేది... అనంతరం పశువులు తగ్గిపోవటంతో బందుల దొడ్డి నిరుపయోగంగా మారింది. దీంతో హాజీపేటలోని నివాసాల మధ్య ఉన్న బందులు దొడ్డిలో పిచ్చి చెట్లు పెరిగి విష సర్పాలకు నిలయంగా మారింది. చుట్టుపక్కల గృహాల్లోని వారు వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి ఆ స్థలంలో పడ వేయటంతో దుర్వాసన వస్తుందని దీంతో పలు రకాల వ్యాధులు ప్రబలుతున్నాయని అజీపేటకు చెందిన మల్లెల శ్రీనివాసరావు తెలిపారు. అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

తక్కువ సమయంలోనే స్విగ్గి ఇన్‌స్టామార్ట్ డెలివరీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అగ్రగామి ఆన్ డిమాండ్ కన్వీనియన్స్ ప్లాట్ ఫారమ్ స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ తక్కువ సమయంలోనే వినియోగ దారులకు ఆర్డర్లు అందిస్తున్నామని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ హెడ్ అమిత్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హౌ ఇండియా స్విగ్గీ -2024 పేరుతో సేకరించిన పలు అంశాల గురించి వివరించారు. విజయవాడ నగరంలో వినియోగదారుల అవసరాలు కేవలం పది పదిహేను నిమిషాలు తక్కువ వ్యవధిలో తీర్చడానికి స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఉపయోగం అవుతుందన్నారు. డిసెంబర్ 2022లో ప్రారంభించినప్పటి నుండి, రోజువారీ నిత్యావసర వస్తువులు, బొమ్మలు, అందం, మేకం, పండుగల వంటి ప్రతిదానితో విజయవాడ త్వరిత వాణిజ్య సౌలభ్యం వైపు ఎక్కువగా మారడాన్ని తాము చూశామన్నారు. అవసరమైన వస్తువులు కేవలం 10 నిమిషాల్లో పంపిణీ చేయబడతాయని, నగరం నుండి అత్యధిక కొనుగోళ్లలో పాలు, టొమాటో, పెరుగు, పచ్చిమిర్చి సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉన్నాయన్నారు. ఒక నగర వినియోగదారు 10 నిమిషాల్లో కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్ వారికి అవసరమైన ప్రతిదానిపై ఖర్చు చేస్తున్నారన్నారు. తాజా బ్రెడ్ నుండి గుడ్ల వరకు, నగరం గో టు ఆర్డర్లు డైరీ స్టేపుల్స్ కోసం ఉన్నాయని, సౌలభ్యం వంటగదితో మొదలవుతుందని రుజువు చేస్తుందన్నారు. చిప్స్‌తో సుగమం చేసిన స్నాక్ ట్రయిల్‌ల నుండి త్వరితగతిన పండుగల వరకు, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ విజయవాడ రిథమ్‌ను సజీవంగా ఉంచిందని, ప్రతి ముఖ్యమైన, ప్రతి వేడుక ప్రతి వస్తువు వేగం శైలితో అందిస్తుందని చెప్పారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే ఉద్యమం ఉధృతం

లాంతర్లు, దీపం బుడ్లు వెలిగించి సిపిఎం వినూత్న నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 60వ డివిజన్ వాంబేకాలనీ ఏ బ్లాక్, జి ప్లస్ త్రీ అపార్ట్మెంట్స్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మహిళలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. లాంతర్లు, దీపం బుడ్లు వెలిగించి, వినూత్నంగా నిరసన తెలిపారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె దుర్గారావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను రద్దు చేయకుంటే మరో బషీర్ బాగ్ ఉద్యమాన్ని తలపించే రీతిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. మోడీ ఆదేశాల మేరకు గత సిఎం జగన్మోహన్‌రెడ్డి అనుసరించిన విద్యుత్ విధానాలను రద్దు చేయకుండా అవే విధానాలను అమలు చేస్తూ, ప్రజలపై మోయలేని విద్యుత్ భారాలు మోపుతుందని దుయ్యబట్టారు. తక్షణమే విద్యుత్ చార్జీలను తగ్గించాలని, లేనట్లయితే ప్రజలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్‌కె పీరు సాహేబ్, నాయకులు సత్తు శ్రీను, ఐద్వా నాయకులు కె.లక్ష్మీ, స్థానికులు పాల్గొన్నారు.



లాంతర్లు, దీపాలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ గత సమ్మె కాలపు హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ కరెంటు బిల్లులు ఫ్రీ అయితే మున్సిపల్ కార్మికులు మాత్రం కట్టాలని బిల్లులు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు కూడా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. మాణిక్యం, గరికపాటి ప్రసాద్, రూతమ్మ, పిచ్చయ్య, సతీష్, భుషి, బేబీ, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి చెందిన (1) కాఫీ హోటల్ లైసెన్సు (2 వ సారి) ది.01-01-2025 నుండి 31-12-2025 వరకు అనగా '1' సంవత్సర కాలపరిమితి నడుపుకొనేందుకు, (2) కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను లైసెన్సునకు (4వ సారి) స్వాధీన పరచిన రోజు నుండి '1' సంవత్సర కాలపరిమితికి నడుపుకొనుటకు ఈనెల 30వ తేదీ ఉదయం గం.11 గంటల నుండి దేవస్థాన ప్రాంగణంలో దేవదాయ శాఖ అధికారుల సమక్షములో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. (3) దేవస్థానము నిత్యఅన్నదానము, వగైరాలకు అవసరమగు కూరగాయలు ప్రతిరోజు 01-01-2025 నుండి '1' సంవత్సర కాలానికి సరఫరా చేసేందుకు సీల్డు టెండర్లు కోరనున్నట్లు తెలిపారు. సదరు సీల్డు టెండరు డాక్యుమెంట్లు ఈ నెల 29 వ తేదీ 5 గంటల వరకు జారీ చేయనున్నట్లు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరాదత్తు మరియు కార్యనిర్వాహణా ధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరని కోరారు.

ఫ్లెక్సీ బ్యానర్లు ముద్రించేందుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - నందిగామ : జనవరి మూడో తేదీ నుండి నుండి నందిగామ పట్టణంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించేందుకు పురపాలకసంఘం అనుమతి తప్పనిసరి తీసుకోవాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు."స్వచ్ఛ నందిగామ" కార్యక్రమంలో భాగంగా ది.3.1.2025వ తేదీ నుండి నందిగామ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, ఉపయోగకరమైన కార్యక్రమాల ఫ్లెక్సీలు తప్ప, మిగిలిన వాటి అన్నింటికీ పురపాలక సంఘ అనుమతులు తీసుకొన్న తరువాత మాత్రమే ముద్రించాలని కోరారు.

శ్రీవేణుగోపాలస్వామిని దర్శించుకున్న బత్తుల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యాదవ కులస్తులచే నిర్మించబడిన కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానాన్ని కమిటీ వారి ఆహ్వానం మేరకు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్ విచ్చేసి గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుల పెద్దలు పండితులచే ఆశీర్వచనం అందుకున్న అనంతరం బత్తుల నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ గత 100 సంవత్సరాలు క్రితం యాదవ కులస్తులచే నిర్మించబడిన గుడికి పూర్వ వైభవం తెచ్చే విధంగా నేటి పాలకమండలి అభివద్ధి చేస్తుందన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందే విషయంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు వంజరపు సూర్యారావు, సెక్రెటరీ మురపాల దుర్గారావు, నమ్మి భాను ప్రకాష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.